ప్రజాశక్తి
గురువారం 18 మే 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

వేగంగా బైపాస్ పనులు

- 48 కిమీ పొడవున రోడ్డు నిర్మాణం
- 75 శాతం పూర్తయిన పనులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 48 కిలోమీటర్ల ఆరు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. గుంటూరు జిల్లా చిన కాకాని నుండి కష్ణానది మీదుగా ఎన్‌టిఆర్ జిల్లా గొల్లపూడి, కష్ణా జిల్లా గన్నవరం మండలం పెద అవుటుపల్లిని కలుపుతూ దీనిని నిర్మిస్తున్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఈ పనులు సాగుతున్నాయి. రెండు ప్యాకేజీలుగా ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు. గుంటూరు జిల్లా చిన కాకాని నుంచి ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వరకు 18 కిలోమీటర్లు ఒక ప్యాకేజీ కాగా, గొల్లపూడి–పెద అవుటపల్లి మధ్య 30 కిలో మీటర్లు రెండో ప్యాకేజీకి నిర్ణయించారు. భారత మాల ప్రాజెక్టులో భాగంగా దీనిని

బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఫ్లైవోవర్ పనులు చేపట్టిన దృశ్యం

బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్న దృశ్యం

నిర్మిస్తున్నారు. గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి వరకు సుమారు 30కిమీ బైపాస్ నిర్మాణం ఇప్పటికే సుమారు 75 శాతం పనులు పూర్తయ్యాయి. చిన్నఅవుటపల్లి సిద్దార్థ వైద్య కళాశాల సమీపం నుంచి ప్రారంభమై గొల్లపూడి 30వ కిమీ వద్ద ముగుస్తుంది. ఈ మధ్యలో రెండు రైల్వే వంతెనలను నిర్మించాల్సి ఉంది. తక్కిన 36 మైనర్ బ్రిడ్జిలు, 17 అండర్ పాస్‌లు, రెండు బాక్స్ కల్వర్డులు, మరో 44 పైపు కల్వర్టులు, సర్వీసు రోడ్లు దాదాపు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. ప్యాకేజీ 4లో భాగంగా చిన్నకాకాని నుంచి గొల్లపూడి వరకు 18 కిమీ పొడవున బైపాస్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇవి కూడా సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయి. వెంకటాయపాలెం వద్ద కృష్ణా నదిపైన బ్రిడ్జి నిర్మాణం కూడా దాదాపు పూర్తి కావచ్చింది. ఈ బైపాస్ నిర్మాణం పూర్తయితే విజయవాడ నగరంలోకి రాకుండా వెలుపలి నుండి భారీ వాహనాలు వెళ్లిపోతాయి. పెద అవుటపల్లి, నున్న, పాతపాడు మీదుగా గొల్లపూడి చేరుకుని హైదరాబాద్ వైపు వెళ్లొచ్చు. అలాగే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు గొల్లపూడి, పాతపాడు, నున్న మీదుగా పెద అవుటపల్లి మీదుగా వెళ్లిపోవచ్చు. దీంతో

(మిగతా 6లో)

ఆర్‌టిసి బస్సులో చెలరేగిన మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఆర్‌టిసి బస్సులో మంటలు

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం విమానాశ్రయం సమీపంలో ఆగిన ఎపిఎస్ ఆర్‌టిసికి చెందిన కాకినాడ బస్సులో బుధవారం మంటలు చెలరేగాయి. కాకినాడ నుండి విజయవాడ వెళుతున్న ఇందిరా ఎసి బస్సు ఎయిర్ పోర్ట్ వద్ద ఆగింది. ప్రయాణికులు దిగుతున్న సమయంలో బస్సు ఇంజిన్ నుంచి మంటలు వచ్చాయి. బస్ డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సులో ఉన్న కార్బన్‌డయాక్సైడ్ కిట్టుతో మంటలను అదుపు చేశారు. అయినా బస్సు నుంచి దట్టంగా పొగ రావడంతో ప్రయాణికులు భయంతో బస్సు దిగి వెళ్లిపోయారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్లో సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. కాకినాడ నుండి 38 మంది ప్రయాణికులతో విజయవాడ వస్తుండగా ఘటన జరిగింది. ప్రయాణికులు సురక్షితంగా కిందకు దిగడంతో ప్రమాదం తప్పింది. కాకినాడ డిపో మేనేజర్ నుంచి వచ్చిన సమాచారం మేరకు గన్నవరం డిపో మేనేజర్ శ్రీకాంత్ తన సిబ్బందితో వెళ్లి బస్సును గన్నవరం డిపోకు తరలించారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

రేపు సుందరయ్య వర్ధంతి సభ

20న స్మారకోపన్యాసం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 19, 20 తేదీల్లో నగరంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభలు జరగనున్నాయి. 19న లెనిన్ సెంటరులోనూ, 20న ఎంబివికెలోనూ జరిగే సభల్లో రాష్ట్ర నేతలు పాల్గొంటారు. 19వ తేదీ సాయంత్రం 6 గంటలకు లెనిన్ సెంటరులో జరిగే సభలో వక్తలుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాల్గొంటారని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ ప్రారంభానికి ముందు, తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సానుభూతిపరులు, వామపక్ష శ్రేయోభిలాషులు, సుందరయ్య అభిమానులు, అశేష ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

20న 'నిత్యజీవితంలో వైజ్ఞానిక స్పృహ'పై స్మారకోపన్యాసం

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 20వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు రాఘవయ్య పార్కు సమీపంలోనిమాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం చక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో "నిత్యజీవితంలో వైజ్ఞానిక స్పృహ" అనే అంశంపై స్మారకోపన్యాసం ఏర్పాటు చేసినట్లు ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజు మహారాజు పాల్గొంటారని తెలిపారు.

బందరు పోర్టు శంకుస్థాపన పనుల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, కలెక్టర్ పి.రాజాబాబు తదితరులు

పోర్టులకు వసతుల కల్పనలో ఎపిదే అగ్రస్థానం

రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : మారిటైమ్ ఆధారిత సంపదను పెంచడంలో, పోర్టులకు సంబంధించిన వసతులను పెంపొందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి ఆయన పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈనెల 22న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తపసిపూడిలోని పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు సముద్రంపై ఏర్పాటు చేసిన వేదిక ప్రాంతాన్ని, పైలాన్ నిర్మాణ స్థలాన్ని, హెలీపాడ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా వలవన్ మాట్లాడుతూ 30 నెలల్లో మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు పూర్తవుతాయన్నారు. మచిలీపట్నం పోర్టు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని, తద్వారా జిల్లాలో 25 వేలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దీంతో ఈ ప్రాంత ముఖచిత్రం పూర్తిగా మారబోతోందని తెలిపారు. పోర్టులకు అనుసంధానంగా రోడ్లు, రైలు మార్గాలను నిర్మించడం

(మిగతా 6లో)

'ఉపాధి' సమస్యలను పరిష్కరించాలని

డ్వామా పీడీ కార్యాలయం వద్ద ధర్నా

డ్వామా పీడీ కార్యాలయం వద్ద ధర్నాచేస్తున్న కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, పివి ఆంజనేయులు తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పని దినాలను పూర్తి చేసిన కార్మికులకు అదనపు పని దినాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో మాదిరిగానే అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని డ్వామా కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు వి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాలెం ఆనందరావు, భుఖ్యా జమలమ్మ పాల్గొన్నారు. రైతు సంఘం నాయకులు ఆంజనేయులు సంఘీభావం తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాళ్లూరి నరసింహారావు, శ్రీనివాసరావు, వ్యకాసం నాయకులు ఏసుపాదం, రుక్మిణమ్మ, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) కెవి సత్యవతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నగరంలో ఏర్పాటు చేస్తున్న ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను విజయవంతం చేయడానికి అవగాహన డ్రైవ్‌లు, ఇంటింటికీ ప్రచారం, ఆర్‌డబ్ల్యుఎ, డిఆర్‌ఒపి వంటి ప్రసిద్ధ ఎన్‌జిఒలతో సమావేశాలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 67 ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు,(రెడ్యూస్, రీ యూజ్, రీసైకిల్) ఏర్పాటు చేయబడతాయన్నారు. వార్డు స్థాయిలో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలపై అవగాహన, స్థానిక కళాశాల విద్యార్థులతో ర్యాలీ జరుగుతుందన్నారు. మిషన్ క్లీన్ కృష్ణ , గోదావరి కెనాల్స్‌లో భాగంగా నగరంలోని మూడు ప్రధాన కాలువల సంరక్షణ కోసం అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం మాగల్లు గ్రామానికి చెందిన యండ్రపల్లి గోపి కృష్ణ, షేక్ బుడే సాహెబ్ సుమారు 7 ఎకరాల మొక్కజొన్న, 2 ఎకరాల వరి సాగు చేసి పండిన పంట అమ్మే సమయానికి 11కేవీ విద్యుత్తు వైర్లు షాట్ సర్క్యూట్ అయ్యి బుధవారం పంట పూర్తిగా కాలిపోయింది. సంఘటన స్థలానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కాలిన పంటను పరిశీలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పదేపదే రైతులు కన్నీరు పర్యంతం అవుతున్నారని గతంలో ఇదేవిధంగా చెరుకు పంట వేసిన రైతు విద్యుత్తు తీగలు షాట్ సర్క్యూట్ వల్ల పంట నష్టపోయారని తెలిపారు. నిర్లక్ష్య వైఖరితో ప్రస్తుతం 9 ఎకరాల పంట పూర్తిగా కాలిపోయి రైతు బాధ వర్ణాతీతంగా ఉందన్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి విద్యుత్ వైర్లను సరిచేయాలని, ప్రభుత్వం పంట బీమా కింద నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరావు, చెరుకూరు సాంబశివరావు, వాసుదేవరావు, హైమారావు,సూరంపల్లి అప్పారావు, చెరుకుమల్లి శేషగిరిరావు, ఉప్పు కొండూరు గురు ప్రసాద్, పావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయాలకు నియామక పత్రాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృహంలో బుధవారం జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పోచంపల్లి, సింగవరం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలకు కొత్తగా ఆయాలుగా నియమితులైన వారికి రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగవరం అంగన్వాడి కేంద్రానికి ఆయాగా జల్లే రాణి, పోచంపల్లి గ్రామా అంగన్వాడి కేంద్రాలకు ఇరుగు రత్నకుమారి, బూతుకూరి భారతి లకు రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను నియామక పత్రాలను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ నూతనంగా అంగన్వాడి కేంద్రాలకు ఆయాలుగా నియమితులైన వారు సమర్థవంతంగా విధులు నిర్వహించి గ్రామాలలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎ ఏం సి డైరెక్టర్ ఇరుగు రవీంద్ర, సిడిపిఓ లక్ష్మీ భార్గవి, సూపర్వైజర్లు బిబి జాను, సువర్ణ పాల్గొన్నారు.

44వ డివిజన్లో మహేష్ పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 32వ రోజు కార్యక్రమం బుధవారం 44వ డివిజన్ అధ్యక్షురాలు మల్లెపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆ డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పశ్చిమ కన్వీనర్ పోతిన వెంకట మహేష్ చెరువు సెంటర్ నుండి తన ప్రచారం ప్రారంభించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సితార సెంటర్ వద్ద ఉన్న కార్మిక శాఖకు చెందినటువంటి స్థలాన్ని స్టేడియం నిర్మాణం కోసం,వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ప్రజలు ఇళ్ల పట్టాల సమస్య తీవ్రంగా ఉందని, కేవలం హామీ పత్రాలు మాత్రమే ఇచ్చారని, అదే విధంగా మా సొంత ఇంటి కల నెరవేర్చడానికి డబ్బులు కూడా కట్టాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందని ప్రజలు ఫిర్యాదు చేసారన్నారు. మొదట ఉచితంగా ఇల్లు కట్టిస్తానని చెప్పి ఇప్పుడు డబ్బులు కట్టాలని రోజూ మమ్మల్ని ఒత్తిడి చేయడం చాలా దుర్మార్గం అని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెపు విజయలక్ష్మి, లింగం శివప్రసాద్, బావిశెట్టి శ్రీను, గంజి పవన్ , వడ్డే , అధ్యక్షులు కోరగంజి వెంకటరమణ, సిగానంశెట్టి రాము రెడ్డిపల్లి గంగాధర్, , తమ్మిన.లీలాకరుణాకర్ ,అడ్డూరి తమ్మారావు, బొమ్ము. రాంబాబు నల్లబిల్లి కానకారావు, వేంపల్లి గౌరీ, మొబిన్ శంకర్ సబిన్కర్ నరేష్, గన్ను శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిస కావొద్దంటూ హోర్డింగ్‌లు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి బస్ డిపో వద్ద మరియు కేతనకొండ ఆర్‌కె కళాశాల వద్ద యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు అంటూ బ్యానర్లను ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ పి.శ్రీను మాట్లాడుతూ డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి విజయవాడ ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ కాంతి రానాటాటా వారి ఉత్తర్వుల మేరకు విజయవాడ డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో విజయవాడ వెస్ట్ ఏసిపి డాక్టర్ కె హనుమంతరావు పర్యవేక్షణలో ఇ బ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సిఐ పి శ్రీను నేటి కాలంలో ఎక్కువ అవుతున్న గంజాయి కోకోయిన్ హె రేన్ మొదలైన మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను తెలియజేస్తూ మరియు నేటి యువతను జాగృతి పరుస్తూ ఈ డ్రగ్స్ వినియోగం వలన కలుగు నష్టాలను మరియు ఈ డ్రగ్స్ కేసులో పట్టుబడితే వేసే

శిక్షల గురించి యువతకు తెలియపరిచే విధంగా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని కాలేజీల వద్ద రింగ్ సెంటర్ వద్ద హోర్డింగ్స్ మరియు బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

క్రీడాకారులకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సంయుక్త భారతి కేల్ ఫౌండేషన్ వారు ఈ నెల 26, 27, 28 తేదీలలో ఢిల్లీలో నిర్వహించే 8వ సంయుక్త జాతీయ క్రీడ పోటీలలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ క్రీడాకారులు పట్టణ శివారులోని పాలేటి బ్రిడ్జి సమీపంలో ఘాట్ వద్ద జాతీయ పోటీలలో పాల్గొంటున్న బాలలు 6, మహిళలు 7 గురు, యువకులకు 2, పెద్దవారు 4 మొత్తం 19 మంది కి కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి లు వీరికి ఉచిత శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 5:30 నుండి సాంకేతికతో కూడిన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని అసోసియేషన్ ప్రెసిడెంట్ మండలపు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కలలి నరేష్, టీమ్ మేనేజర్ ఎ కళ్యాణ్ లు తెలిపారు.

'ముదిరాజులకు రూ.10 వేలు ఇవ్వాలి'

ప్రజాశక్తి-నందిగామ: రాష్ట్రంలో ఉన్న మత్స్యకార సొసైటీలకు, ముదిరాజులు , సభ్యులకు ఒక్కరికీ రూ.10,వేల రూపాయలు రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిఇవ్వాలని జిల్లా బి.సి.సంఘం నాయకులు గువ్వలసత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సముద్ర తీర సమీపంలోని ఉన్న మత్స్యకారులకు పది వేల రూపాయలు అందించిన ముఖ్యమంత్రి ఆవత్తినే నమ్ముకొని జీవించే మిగతా వారిని విస్మరించడం దారుణం అని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కొంత మంది మత్స్య కారులకు సహాయం చేసి,మరి కొందరు విస్మరించారని, మత్స్య కారు లందరితో పాటు,అదే వత్తి మీద ఆధారపడిన ముదిరాజు లకు కూడా వర్తించి సహాయం చేసి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కు గువ్వలసత్యనారాయణ విజ్ఞప్తి చేశారు

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 6వ సచివాలయమును బుధవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీ నందు సచివాలయమునకు సర్వీసెస్ కొరకు వచ్చినటువంటి ప్రజలను సచివాలయములో జరుగుతున్న పనులకు సంతృప్తిగా ఉన్నారా లేక ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది అందరూ విధుల పట్ల అప్రమత్తముగా వుండి, ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలని తెలిపారు. ప్రతి క్లస్టర్ లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. సచివాలయ సెక్రెటరీల మూవ్మెంట్ రిజిస్టర్లు, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. రికార్డ్స్ సక్రమముగా ఉంచవలసినదిగా, సచివాలయము నందు సర్వీసెస్ కొరకు కట్టిన చలాన అమౌంట్ ను బ్యాంకు నందు జమచేయవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎంబివికెలో మ్యాజిక్ ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి: బాలలు భవిష్యత్తులో మంచి మేజీషియన్లుగా పేరు తెచ్చుకోవాలని ప్రముఖ ఇంద్రజాలికులు క్రాంతికార్ ఆకాంక్షించారు. ఈ నెల 5వ తేదీ నుంచి కుంచనపల్లి అరవింద హైస్కూల్లో జరుగుతున్న పిల్లలకు మ్యాజిక్ శిక్షణ బుధవారంతో పూర్తయ్యింది. గురువారం విజయవాడలోని ఎంబివికెలోని ఆడిటోరియంలో పుర ప్రముఖులు, పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు వందలాది మంది ప్రజల ముందు తాము నేర్చుకున్న మ్యాజిక్‌ను ప్రదర్శించనున్నారు. ఇందుకు సంబంధించి ట్రైల్స్ బుధవారం పిల్లలకు నేర్పించారు. సుమారు పది రకాల మ్యాజిక్ ట్రిక్కులు పిల్లలు నేర్చుకున్నారు. విశ్రాంత ఎంపిడిఓ ఆదినారాయణ తన కళ్లకు గంతలు కట్టుకుని బ్లాక్ బోర్డుపై పిల్లలు సూచించిన పండ్ల పేర్లను చెప్పి అందరినీ ఆశ్చర్యకితులను చేశారు. ఈ సందర్భంగా క్రాంతికార్ మాట్లాడుతూ గత 13 రోజుల నుంచి అత్యంత క్రమశిక్షణతో మ్యాజిక్‌లో శిక్షణ పొందిన పిల్లలకు అభినందనలు తెలిపారు. నేర్చుకోవాలనే పట్టుదల, కృషి పిల్లల్లో ఉన్నట్లు తాను గమనించినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. వచ్చే సమ్మర్ మ్యాజిక్ క్యాంపులో మరింత ఎక్కువ మంది శిక్షణకు హాజరై ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో మేజీషియన్లు ఉన్నారనే సంకేతాలు ప్రజలు అందజేయాలన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం, విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రం మ్యాజిక్ నేర్చుకునే పిల్లలను శిక్షణకు తీసుకురావడానికి చొరవ చూపడం అభినందనీయమన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ గురువారం విజయవాడ రాఘవయ్య పార్కు వద్ద గల ఎంబి విజ్ఞాన కేంద్రంలో 13 రోజుల పాటు నేర్చుకున్న వివిధ రకాల మ్యాజిక్‌ను బాల మేజీషియన్లు అందరి ముందు ప్రదర్శిస్తారని చెప్పారు. సాయంత్రం మూడు గంటల నుంచి మరొకసారి పిల్లలకు మ్యాజిక్ ప్రదర్శనకు సంబంధించిన మెళకువలు క్రాంతికార్ నేర్పిస్తారని తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు పిల్లల మ్యాజిక్ షో ప్రారంభమవుతుందని తెలిపారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-మైలవరం: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ తిప్పర మల్లి జమలపూర్ణమ్మ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం వేసవిజ్ఞాన శిబిరాన్ని సందర్శించారు. వేసవి విజ్ఞాన శిబిరాలు ఎలా జరుగుతున్నాయని,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన సౌకర్యాలు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా లేదా అని పాఠకుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలలో పలు రకాల పుస్తకాలు ఉన్నాయని కాంపిటేటివ్ ఎగ్జామ్స్, జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్, రాంబాబు, కీర్తి పాల్గొన్నారు.

20న వాహనాల వేలం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్‌లో 2021-22 సంవత్సరంలో వివిధ ప్రొబిషన్ ఎన్ఫోర్స్మెంట్ కేసులలో పట్టుబడ్డ 11 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ జి శ్రీనివాసరావు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9440902461 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బట్టల దుకాణం పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని నెహ్రూ చౌక్ సమీపంలో సాయి షణ్ముఖ బట్టల దుకాణంలో ఇటీవల కాలంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాధిత యజమానిని బుధవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరామర్శించారు. అనంతరం అగ్ని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విపరీతంగా ఎండలు వస్తున్నందున గృహాలు, షాపుల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, 23వ వార్డు కౌన్సిలర్ దువ్వల రామకృష్ణ, వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ, అల్లా బక్షు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

20న టిడిపి సమావేశం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి సంవత్సరం సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ విస్తృత స్థాయి (మినీ మహానాడు) సమావేశం ఈ నెల 20న ఉదయం 8:30 గంటలకు ఏలూరు కమలమ్మ ఐటిఐ కళాశాలలో నిర్వహించనట్లు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం పాల్గొంటారని తెలిపారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని తునికిపాడు దళితవాడకు చెందిన కోట పుష్పలతకు వైయస్సార్ భీమా ద్వారా మంజూరైన లక్ష రూపాయల నగదును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మండల వైసిపి అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు వేల్పుల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వం దిగొచ్చే వరకూ పోరాటం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గత ప్రభుత్వం అమలు చేయలేని సమస్యలను తాను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారం చేస్తానని ఇచ్చిన రాజకీయ హామీల అమలు, ఉద్యోగుల న్యాయ సమ్మతంగా రావాల్సిన ఆర్థిక బకాయిలు, చట్ట రక్షణ కోసం ఆందోళన తప్పలేదని

మాట్లాడుతున్న డి.రాము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రాము అన్నారు. స్థానిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం ఉద్యోగ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కొలువుదీరిన తొలినాళ్ళలో, నాడు పాదయాత్ర సమయంలో ప్రతిపక్ష నేతగా ఇచ్చిన రాజకీయ హామీలైన సిపిఎస్ రద్దు, 25-11-1993కు ముందు నియమించబడిన ఎన్ఎంఆర్, కంటింజెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, క్రమానుగతంగా డిఎలు విడుదల, మెరుగైన పిఆర్సి వంటి న్యాయసమ్మతమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యావత్ ఉద్యోగలోకం ఎదురుచూసి నేడు భంగపాటుకు గురైందన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేసే సమయం ఇంకా అసన్నం కాలేదా? అని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఇక గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ సంఘం రాష్ట్ర గవర్నర్‌ను సైతం కలిసి వినతి పత్రం అందించిందన్నారు. అందుకు ప్రభుత్వం చొరవచూపి ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చకపోగా తమ సంఘంపై కత్తి గట్టినట్లు వ్యవహరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక చేసేది లేక ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని తమ రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్ణయాల మేరకు ఏప్రిల్.30 తేదీన రాజమహేంద్రవరం సభ ద్వారా తీసుకున్న తీర్మానాల ప్రకారం తమ సంఘ రాష్ట్ర నాయకత్వం ఆందోళన పథంలో పయనించాలని ఏప్రిల్ 5న రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీసును అందచేశారన్నారు. రాష్ట్ర కార్యవర్గ తీర్మానం మేరకు ఈనెల 22న అన్ని తాలూకాల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆ దిశగా తమ శ్రేణులు సమాయత్తం అవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, తమ సంఘ అనుబంధ సంఘాలు అత్యధిక సంఖ్యలో ఆయా తాలూకా కేంద్రాలలో హాజరై రిలే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తోట వర ప్రసాద్, రాంబాబు, రోజ్ కుమారి, సీతారామయ్య, సురేశ్ నాయక్, శ్రీనివాస్, రామారావు, బాలాజీ, సత్యనారాయన, పవన్ కుమార్, సాయిరామ్, మహేశ్, బ్రహ్మానంద బాబు, శివరామ, పాండు రంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

వేసవిలో వృద్దులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ కేవీ పద్మావతి సూచించారు. బుధవారం చల్లపల్లి పార్వతమ్మ తోటలోని ఆదరణ గృహం వృద్ధాశ్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ప్రస్తుత ఎండలు విపరీతంగా పెరుగుతున్నాయని ముఖ్యంగా వృద్దులు బయటకు రావద్దని సూచించారు. బయటకు రావాల్సి వస్తే తలకు క్యాప్ లేక తుమాల చుట్టాలన్నారు. ఎక్కువగా మంచినీరు , మజ్జిగ తీసుకోవాలని తెలిపారు. వృద్దులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందచేశారు. సిహెచ్ఓ కే.సుమతి, సూపర్వైజర్ కమలాకర్, ఏఎన్ఎం సిహెచ్ జసంతి, హెల్త్ అసిస్టెంట్ పి.రాజబాబు, ఎంఎల్ హెచ్.పి డి.గౌతమి, అపర్ణ, ఆశా వర్కర్లు భవాని, ఆశా వర్కర్ పర్వీన్ భాను పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లికి చెందిన యువకుడు మహమ్మద్ యాసిన్ మూడేళ్ల క్రితం మృతిచెందాడు. అతడి జ్ఞాపకార్థం స్నేహితులు బుధవారం చల్లపల్లి నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

విద్యుత్ కోతల నివారణకు వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలో గత కొద్ది రోజులుగా ఎండలు, వడగాల్పులు తీవ్రంగా ఉంటున్నాయి. కరెంటు లోవోల్టేజీతో బంటుమిల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లో వోల్టేజీతో కరెంటు సరఫరా సరిగా ఉండటం లేదనీ, ఇళ్లల్లో ఫ్యాన్లు సరిగా తిరగటం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఫై సమస్యలపై సిపిఎం నాయకులు బుధవారంనాడు మండల విద్యుత్‌శాఖ ఏఈని కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలో 132 /33 హెవీ లైను బంటుమిల్లి మండలానికి మంజూరైంది. స్థానిక శాసనసభ్యులు నిర్లక్ష్యంతో అది నిర్మాణానికి నోచుకోవటంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. బంటుమిల్లి ప్రజలకు విద్యుత్తు కొరత లేకుండా చూడాలని సిపిఎం నాయకులు గొరిశెట్టి నాగేశ్వరరావు, మాజేటి శ్రీనివాసరావు, కొల్లాటి శ్రీనివాసరావు, లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కృష్ణ, పొదలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటి నాయకులు పి.సునీల్ మాట్లాడుతూ అర్హుడైన ప్రతి వికలాంగుడు స్వయం

ఉపాధి సాధించటానికి 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలన్నారు. పెన్షన్ మొత్తం రూ.3000 నుండి రూ.5000కు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వికలాంగుల పోస్టులను క్రమబద్ధీకరించాలన్నారు. అవకతవకలను అరికట్టి బ్యాక్‌లాగ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ ఆధారిత హాజరు నమోదు నుండి వికలాంగులను మినహాయించాలన్నారు. వివాహ పారితోషకాన్ని విద్యార్హతతో సంబంధం లేకుండా మంజూరు చేయాలన్నారు. అర్హులైన వికలాంగులకు ప్రభుత్వం ఉచితంగా గృహాలు నిర్మించి ఇవ్వాలనీ, ఆర్టీసీలో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాగరాజు, నరసింహారావు ఉన్నారు.

వేము ప్రసాదరావుకు కన్నీటి వీడ్కోలు

పెదపారుపూడి : పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామానికి చెందిన వేము ప్రసాదరావు సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఆయన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పెదబాబు తండ్రి. ప్రసాదరావు మృతికి సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి గోపాలరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, సిఐటియు పెదపారుపూడి మండల కార్యదర్శి ఉప్పలపాటి అనూష, వేము వెంకటేశ్వరరావు, సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం పామర్రు మండల కమిటీల నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ప్రసాదరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు.

సవరణ

' భవన నిర్మాణ కార్మిక సంఘం నేత పెదబాబు మృతి' శీర్షికన 17-5-23న ప్రజాశక్తి కృష్ణాజిల్లా మినీ ఎడిషన్లో వచ్చిన వార్తలో వేము ప్రసాదరావుకు బదులుగా పెదబాబు మృతిచెందినట్లుగా వచ్చింది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాము. ప్రసాదరావు మృతిచెందినట్లుగా గమనించగలరు.

- డెస్క్

ఉత్సాహంగా వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేసవి శిక్షణా శిబిరాలు కొనసాగుతున్నాయి. పెదపారుపూడి : విద్యార్థులు గ్రంథాలయానికి తరచూ వస్తూ ఉంటే జ్ఞానం పెంపొందించబడుతుందని గ్రంథాలయ ఉద్యోగి అవిర్నేని వేంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రంథాలయంలోవేసవి శిక్షణ తరగతులలో భాగంగా, పెదపారుపూడి గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు యంఏవియస్ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యార్థులు -ఎల్ఎస్ఆర్డబ్ల్యు నైపుణ్యాలు'పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **గన్నవరం :** జ్ఞాన సముపార్జనకు ఎన్నో మార్గాలు ఉన్నాయని, అన్నింటిలో పుస్తక పఠనం ఉత్తమమైన మార్గమని అందుకు. వేసవిలో విద్యార్థులను వారి తల్లి దండ్రులు గ్రంథాలయాలకు పంపేవిధంగా బాధ్యత తీసుకోవాలని గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. గన్నవరం గ్రామంలోనీ గ్రేడ్1 గ్రంథాలయంలో గ్రంథాలయ కమిటీ సభ్యుడు చిమటా రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. లైబ్రేరియన్ డి.బాబూరావు, కంభంపాటి ధర్మారావు, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్, బిడిసి పరిమి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు: స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని టి.వాణి తెలిపారు. విద్యార్థులకు జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు వివిధ సులువైన పద్ధతుల ద్వారా వివరించినట్లు తెలిపారు. మ్యూజికల్ చైర్స్, వివిధ ఆటల పోటీలతో వారిని అవగాహన పెంపొందించినట్లు వివరించారు. గెలుపొందిన విద్యార్థులకు చివరి రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ లోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కవితలు, చిత్రలేఖనం, పుస్తక పఠనం, యోగ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ సీతారాం, సిహెచ్ వినుకొండయ్య, కె భవాని, సింహాద్రి పద్మ పాల్గొని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయ అధికారి జె.ప్రభుదాస్ కార్యక్రమాలను పరివేక్షించారు

ప్రకృతి వ్యవసాయంపై సదస్సు

గుడ్లవల్లేరు : ప్రకృతి వ్యవసాయం గురించి డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని వినగొన్నూరు గ్రామంలో గ్రామ సమాఖ్య సంఘం, వెలుగు మిత్ర సంపూర్ణ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సిసి కుంచే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వయం సహకార సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాల వారు ప్రకృతి వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువును వాడి పౌష్టిక ఆహారాలతో కూడిన పంటను పండించే విధంగా సన్నద్ధం కావాలని కోరారు. రైతు సాధికారిక సమస్త మండల రీఛార్జి పి.అరుణ కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటప్రోలు నాగు, గ్రామ సమాఖ్య విఓఎ లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతు సంఘాల సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నేడు పర్చూరి సోమేశ్వరరావు 23వ వర్ధంతి

అవనిగడ్డ : దివిసీమ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు, అవనిగడ్డ పంచాయతీ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు పరుచూరి సోమేశ్వరరావు 23వ వర్ధంతి సమావేశం గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్ బి కే విజ్ఞాన భవనంలో నిర్వహించనున్నట్లు ఆయన తనయుడు, న్యాయవాది పరుచూరి రాఘవేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య ముఖ్య వక్తగా పాల్గొంటారని పేర్కొన్నారు.

కూచిపూడి ఎస్‌బిఐ మేనేజర్ బదిలీ

ప్రజాశక్తి - మొవ్వ :

కూచిపూడి బ్రాంచ్ ఎస్‌బిఐ మేనేజర్ జి.సుమతి బదిలీ అయ్యారు. పెనమలూరు నియోజకవర్గంలోని తాడిగడప బ్రాంచ్‌కు సాధారణ బదిలీలలో భాగంగా కూచిపూడి నుండి తాడిగడప ఎస్‌బిఐ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుండి బదిలీ ఉత్తర్వులు అందటంతో ఆవిడ కూచిపూడి బ్రాంచ్ నుండి రిలీవ్ అయ్యారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం

చల్లపల్లి : మండు వేసవిలో ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ చేయటం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీ.ఆర్.కే నగర్ ట్రెజరర్, చల్లపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని) అన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, ఎస్.ఆర్.వై.ఎస్.పి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (1988-2020) సంయుక్త ఆధ్వర్యంలో చల్లపల్లిలోని పద్మావతి హాస్పిటల్ రోడ్డులో బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మంగళాపురం గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, షణ్ముఖ జనరల్ స్టోర్స్ నిర్వాహకులు వేముల పాండురంగారావు - దీపిక, మనుమలు ధీరజ్, సూరజ్ పుట్టినరోజు సందర్భంగా భారతి ఆర్థిక సహకారంతో 1800 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. స్వచ్ఛ చల్లపల్లి పెద్దలు పాతూరి ఉదయ్ శంకర్ శాస్త్రి, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, అసోసియేషన్ ప్రతినిధి బీడీఆర్ ప్రసాద్ పర్యవేక్షించారు.

ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - మొవ్వ

వేసవి ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు మొవ్వ పిహెచ్‌సి వైద్యాధికారి వేదరాజు ఆధ్వర్యంలో బుధవారం బస్టాండు, రైతుబజార్ ఇతర జనసమర్ద ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీచేసి వడదెబ్బకి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. తప్పని సరి పరిస్థితులలో బయటకు రావలసి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవలన్నారు. వడదెబ్బకు గురైతే చల్లటి గాలి తగిలే ప్రదేశంలో బాధితుని ఉంచి చల్లటి మంచినీరు త్రాగించాలని, సమీపంలోని వైద్యశాలకు తరలించాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలోను ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది రామాంజనేయులు, దివ్య, శశాంఖ, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ తపస్య'తో పిల్లలకు బంగారు భవిష్యత్తు

సెక్రటరీ శాఖమూరి అమరకృష్ణప్రసాద్, ఎమ్‌డి రజని

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం చందాపురం గ్రామం నందు నూతనంగా ప్రారంభమైన శ్రీ తపస్య ఇంగ్లీషు మీడియం హైస్కూలు నందు అడ్మిషన్లు ప్రారంభమైనాయని సెక్రటరి అండ్ కరస్పాండెంట్ శాఖమూరి అమరకృష్ణప్రసాద్, శాఖమూరి రజని మేనేజింగ్ డైరెక్టరు తెలిపారు. చదువు శీర్షికకు వారు ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉన్నత చదువులు చదిఇ ఎన్నో సంవత్సరాలుగా విద్యా రంగంలో విశేష అనుభవంముతో తాము స్వయంగా విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ, అనుభవజ్ఞులైన, ఉన్నత విద్యార్హత కల్గిన ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలతో, అత్యాదునిక ప్రమాణాలతో జూన్ 2023 నుండి అడ్మిషన్లు ప్రారంభం చేయటం జరిగిందని తెలలిపారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపు పొంది సువిశాలమైన చక్కటి వాతావరణంలో అన్ని రకాల సదుపాయాలతో చందాపురం గ్రామంలో నూతనంగా శ్రీ తపస్య ఇంగ్లీషు మీడియం స్కూలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. ఇంగ్లీషు మీడియం విద్యా రంగంలో విశేష అనుభవం కల్గిన మా యాజమాన్య సారథ్యంలో, ఉన్నత ప్రమాణాల సాధానకై కృషి చేస్తున్న మా పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయటానికి ప్రజల సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనుభవజ్ఞులు, అంకిత భావము, విద్యార్థులను ఉత్తేజితులను చేసి విద్యాబోధన అందించటమే మా అధ్యాపకుల ప్రత్యేకత అన్నారు. విద్యార్థులు కష్టంగా భావించే ఇంగ్లీషు బాషను సులభమైన రీతిలో భోదించటం, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించటం, అధునాతనమైన పద్ధతిలో కంప్యూటర్ విద్యాబోధన మా స్కూలు ప్రత్యేకత అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన సదుపాయాలతో తరగతి గదులు, రుచికరమైన భోజన సౌకర్యం, విశాలమైన ఆట స్థలము ఉందని తెలిపారు. తల్లిదండ్రులు ఒక్కసారి పాఠశాలను సందర్శించి తమ పిల్లలను భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు.

ఎంఎల్ఎకు ఎపి జెఎసి నేతల వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎపి జెఎసి నేతలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఏపీ జెఎసి అమరావతి మూడో దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 'ఉద్యోగుల వేదనను చెబుదాం' అనే నినాదంతో బుధవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభానును ఏపీ జెఎసి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న అరియర్స్ వెంటనే విడుదల చేయాలని, పే స్కేల్స్ అమలు చేయాలని, పిఆర్‌సి, పెండింగ్ డిఎలు విడుదల చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని, విఆర్ఎలకు సంబంధించిన ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెఎసి అమరావతి ఎన్టీఆర్ జిల్లా అసోసియేట్ ఛైర్మన్ డి శ్రీనివాస్, ట్రెజరర్ తిరుమల శివయ్య, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బత్తిన రామకష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఎస్ వి రవీంద్రనాథ్, నందిగామ డివిజన్ అధ్యక్షుడు యన్. నాగరాజు, కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు బి భోజరాజు, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ అప్పారావు, పెనుగంచిప్రోలు తహశీల్దార్ లక్ష్మి కల్యాణి పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: సిపిఐ నగర నాయకులు గుండు సన్యాసిరావు 10వ వర్థంతి సందర్భంగా బుధవారం సన్యాసిరావు కుమారుడు గుండు అజయ్‌కుమార్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ భావన్నారాయణ వీధి, చిట్టూరికాంప్లెక్స్ వద్ద పేదలకు అన్నదానం జరిగింది. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పాల్గొని గుండు సన్యాసిరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం గుండు సన్యాసిరావు అహర్నిశలు కషి చేశారని కొనియాడారు. తాను కార్పొరేటర్‌గా పనిచేసేటప్పుడు తమకు ఎన్నో విలువైన సలహాలు సూచనలు ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, శ్రీనివాసరావు, పోలవరపు శివ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాలలకు దేశభక్తి గీతాలపై శిక్షణ

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో పది రోజులగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంకు విద్యార్థుల నుండి స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, స్కౌట్ మాస్టర్ దారం ప్రసాద్ దేశభక్తి గేయాలు పాడి విద్యార్థులతో పాడించారు. స్కూల్ తెలుగు మాస్టర్ ఇస్మాయిల్ ప్రపంచ టెలీ కమ్యూనికేషన్ డే సందర్భంగా టెలీ కమ్యూనికేషన్ దినోత్సవం ప్రాధాన్యం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు చదవడం, పొడుపు కథలు, సామెతలు, పాటలు, డాన్స్ నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ.రామచంద్రుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, నిర్వాహకులు పేరయ్య, శ్రీను, బాలకోటయ్య, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల పక్షపాతి జగన్ : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక పంజా సెంటర్ వద్ద గల షాజహూర్ ముసాఫిర్ ఖానాలో ఎన్టీఆర్ జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్తున్న మైనారిటీలకు వాక్సినేషన్, యాత్ర నియమ నిబంధనలు తెలిపేందుకు రాష్ట్ర హజ్ కమిటీ వారు ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ బద్వేల్ షేక్ గౌస్ లాజాం, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని ముందుగా జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ముఖ్యమంత్రికి ప్రత్యేక కత్ణతలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మైనారిటీల పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్, కార్పొరేటర్లు అబ్దుల్ అర్షద్ అకీబ్, షైక్ రహమతున్నీసా, ఇర్ఫాన్, వక్ఫ్ బోర్డు సభ్యులు షకీల్, యూనస్, అబ్దుల్ నజీర్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీం తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య చిత్రపటాల ఆవిష్కరణ

సుందరయ్య చిత్రపటాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 19న స్థానిక లెనిన్ సెంటర్‌లో జరిగే భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు కోరారు. స్థానిక గవర్నర్ పేట శ్రీశ్రీ భవన్‌లో ఆటో కార్మికుల విస్తృతస్థాయి సమావేశం బుధవారం జరిగింది. తొలుత నాయకులు సుందరయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకోవాలని, అందుకు పోరాటాలే మార్గమని అన్నారు. కార్మికులు, కష్టజీవుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసిన మహా నేత సుందరయ్య అని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి కార్మిక చట్టాలలో మార్పులు తీసుకు వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యల ద్వారా కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, ఆటో శాఖ కార్యదర్శి ఎం.హనుమంతరావు, పార్టీ సభ్యులు డి.కోటయ్య, ఎ.నాగబ్రహ్మం, వై.దుర్గారావు, జె.సూర్యనారాయణ, పి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కలేకూరి ప్రసాద్ వర్ధంతి

ప్రజాశక్తి-కంచికచర్ల

మహా కవి, రచయిత, అనువాదకులు, వక్త, ఉద్యమకారుడు కలేకూరి ప్రసాద్ పదో వర్థంతి బుధవారం కంచికచర్లలో నిర్వహించారు. కవి , రచయిత తంగిరాల సోని ఆధ్వర్యంలో స్థానిక కలేకూరి ప్రసాద్ సమాధిపై పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేల్పుల రమేష్, దళిత నాయకులు కర్ల రవికుమార్, సిఐటియు నాయకులు బెజ్జం భూషణం, పుల్లయ్య, పిల్లి స్వామిదాసు, చట్టి రవీంద్ర, కోదాటి మన్మధరావు, బురగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

దిశా చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం

వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు నీతి కథలతో పాటు దిశా చట్టంపై అవగాహన కల్పించినట్లు గ్రంథాలయం ఇంచార్జ్ జ్యోతిర్మయి తెలిపారు. గ్రామ మహిళా పోలీస్ వరలక్ష్మి ఈ అంశాలపై వివరించినట్లు తెలిపారు. అదే విధంగా గంపలగూడెం శాఖలో విద్యార్థులకు నీతి కథలతో పాటు క్రీడలు నేర్పించినట్లు వివరించారు.

పాతపాడు ఎర్ర చెరువు అభివృద్ధికి శంకస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: ఎన్విరాన్మెంటలిస్ట్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ పాతపాడు గ్రామంలో గల ఎర్ర చెరువును అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చింది. ఆ మేరకు బుధవారం సర్పంచ్ దేవగిరి సుజాత శంకుస్థాపన చేశారు. చెరువు కట్టలు బలపరుచుట, మొక్కలు నాటుట, ఫెన్సింగ్ ఏర్పాటు పనులు చేయనున్నట్లు సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ అరుణ్ కృష్ణమూర్తి, సభ్యులు శంకర్, అజయ్ శశాంగన్, గ్రామ ఉప సర్పంచ్ యం.స్వప్న, వైసిపి మండల కన్వీనర్ దేవగిరి ఓంకార్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని పున్నవల్లి గ్రామంలోని బుధవారం స్థానిక గ్రామపంచాయతీలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, సురక్ష బీమా జీవనజ్యోతి బీమా, సుకన్య సమృద్ధి, ఫసల్ బీమా యోజన,అటల్ పెన్షన్ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కత్తుల కిరణ్‌కుమార్ ఈదర, విజయ్‌కుమార్, చందర్లపాడు ఇండియన్ బ్యాంక్ నుంచి బీసీ శ్రావణ్ కుమార్, పున్నవల్లి గ్రామ సర్పంచ్ డాక్టర్ కోట మోహనరావు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం, ఎ.కొండూరు మండలాల సరిహద్దుల్లో మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో మైలవరం, రెడ్డిగూడెం ఎస్సైలు దాడి చేసి ఆరుగురు వ్యక్తుల నుండి రూ.1.20 లక్షలు, 12 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో మైలవరం ఎస్ఐ హరిప్రసాద్, రెడ్డిగూడెం ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి నందిగామ: నందిగామ ఏసిపి జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో సీఐ సతీష్ ఆదేశాల మేరకు ఎస్సై సోమేశ్వరరావు వాహనాలు బుధవారం తనిఖీలు చేశారు.తనిఖీలలో భాగంగా ద్విచక్రాలు వాహనాలు నడిపే మైనర్లు అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా సరైన పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సోమేశ్వరరావు హెచ్చరించారు.ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది చేని నారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని మేడూరు గ్రామ దళితవాడలో కోట ముత్తయ్య కు చెందిన పూరిల్లు షార్ట్ సర్క్యూట్తో ఆదివారం పూర్తిగా దగ్ధమైంది. సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి గ్రామ సచివాలయ సిబ్బంది బుధవారం రూ.10 వేలు సాయం చేశారు. సచివాలయ కార్యదర్శి బండి నాగేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ఈ సహాయం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గుండ్ల కష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం నూజివీడు రోడ్డులోని శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం, స్థానిక లక్కిరెడ్డి హనీమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరాలలో బుధవారం బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. లక్ష్మీ గణపతి దేవస్థానం వద్ద దాతలు దోపగుంట్ల నాగేశ్వరరావు, రాజేశ్వరి, ఇందూరి శరత్‌కుమార్ సౌజన్యంతో 500 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మైలవరం ఉపసర్పంచ్ చామల సీతారామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కాజా మహేష్, కల్లూరు కన్నయ్య, చారుగుంట్ల ప్రసాద్, మిర్యాల జగన్, జూలూరు ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు పోరాటాల్లోకి రావాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నానాటికీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకుంటున్నందున ఉపాధి కూలీలు పోరాటాల్లోకి రావాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

గన్నవరం : గన్నవరం మండలం అల్లాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కూలీల దగ్గరికి వెళ్లి వ్యవసాయ కార్మికుల స్థితిగతుల్ని నాయకులు

చల్లపల్లి మండలంలో

కోడూరు మండలంలో



గన్నవరం మండలంలో

బాపులపాడు మండలంలో

అధ్యయనం చేశారు. ఆ సంఘం జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పనులు చేయడానికి అవకాశం కల్పించడంతోపాటు వేతనం రోజుకు రూ.600 వేతనం వచ్చేలా చూడాలని కేంద్రాన్ని డిమాండ్‌చేశారు. పనిముట్లు ఇవ్వడంతో పాటు ఏడాదికి 200 రోజులు పని దినాలు చూపించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో ఉపాధి కూలీల తో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బేతా శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతోందని నాయకులు విమర్శించారు. భూస్వాముల మాటలు విని ఉపాధి కూలీలకు పనులు లేకుండా చేయాలని కుట్రను కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. పనిచేసే చోట షామియానాలు ఏర్పాటు చేయడం లేదని, మజ్జిగ ఇవ్వడం లేదని, కొత్తగా పనిముట్లు ఇవ్వడం లేదని కూలీలు నాయకుల దృష్టికి తెచ్చారు.

చల్లపల్లి : ఉపాధి హామీ చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు కోరారు. మండల పరిధిలోని కొత్త మాజేరులో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన బుధవారం సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. **కోడూరు :** కోడూరు మండల పరిధిలోని వి.కొత్తపాలెం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులతో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలాబత్తిన మోహనరావు మాట్లాడారు. పనిప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులకు రూ.600 వేతనం పెంచాలనీ, 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. పనిప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. **ఘంటసాల :** ఘంటసాల మండలం దేవరకోట గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకా రామచంద్రరావు పర్యటించారు. బుధవారం ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడారు. కార్మికులు మాట్లాడుతూ మూడు కిలోమీటర్లు నడచి వచ్చామని, కష్టానికి తగిన కూలి రావటం లేదని, రోజుకు ఎంత పడుతుందో తెలిపే పే స్లిప్ లు ఇవ్వటం లేదని, కనీసం మంచి నీళు కూడా ఏర్పాటు లేదని వాపోయారు. రామచంద్రరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 ఇస్తున్నారన్నారు. ఇక్కడ కూడా రూ.600 వచ్చేలా ఐక్యంగా ఉద్యమించటానికి సిద్ధం కావాలని కోరారు. ఈనెల 29న మచిలీపట్నంలో జరిగే జిల్లాస్థాయి సమావేశానికి అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడాలి అబిలాష్, పరిసే శివనాగు, వొలేటి సురేష్, కొడాలి లక్ష్మి వీరంకి సీతమ్మ, కొడాలి అరుణ ఉపాధి కార్మికులు, మేట్లు పాల్గొన్నారు. **మొవ్వ:** ఉపాధి హామీ కార్మికులకు 100 రోజుల పని దినాలు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచాలని, పని ప్రదేశాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మంత్రిపాలెం సచివాలయ కార్యదర్శి జె.సురేష్‌కు ఎపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు నేతృత్వంలో ఉపాధి కార్మికులు వినతి పత్రం అందించారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన శీలం నారాయణరావు కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించి కార్మికులకు అవగాహన కల్పించారు. మొవ్వ మండలం, పాలంకిపాడు, మంత్రిపాలెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం మంత్రిపాలెం సచివాలయంలో ఉపాధి కార్మికులతో కలసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఉపాధి హామీ మేట్లు జె. అంజలి, టి. విజయకుమారి, ఎల్. ఎస్తేరురాణి, లంక వరలక్ష్మి, కె. సంజయ్, రాధ, కందమాల శివలతోపాటు ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

ఘంటసాల మండలంలో

మొవ్వ మండలంలో

21న నేత్రవైద్యంపై అవగాహనకు నడక : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రెటినో బ్లాస్టోమా (కంటి కాన్సర్) పట్ల ప్రజల్లో అవగాహన కల్పించించే లక్ష్యంతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన వైటథాన్ నడక నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అసోసియేట్ డైరెక్టర్ పి.వి.కిరణ్ వారి వైద్యబృందంతో బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్‌ను కలసి వైటథాన్ నడక ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వి.వి. కిరణ్ మాట్లాడుతూ వైటథాన్ పిల్లల్లో ప్రాణ, దృష్టిహాని కలిగించే కంటి కాన్సర్ రెటినోబ్లాస్థామా త్వరిత నిర్ధారణ చికిత్సకై అవగాహన కల్పించడానికి తమ సంస్థ వైటథాన్ నడక కార్యక్రమం చేపట్టిందన్నారు. పిల్లలా కళ్లల్లో తెల్లని ప్రతిబింభం (తెల్లని కాంతి) రెటినో బ్లాస్టోమా అత్యంత సాధారణ లక్షణాల్లో ఒకటి ఈ నడక ద్వారా పిల్లలకంటిలో ఒక తెల్లని ప్రతిబింబం ఉన్నట్లు గమనిస్తే తద్వారా వైద్యం అవసరమైన కంటి కాన్సర్ లక్షణమన్నారు. అందుకే ఈ కార్యక్రమానికి వైటథాన్ పేరు పెట్టామన్నారు. రెటీవోబ్లాస్టోమా చికిత్స ఖరీదైనదనీ, దీర్ఘకాలం కొనసాగుతుందని వివరించారు. ఈ నడక ద్వారా సేకరించిన నిధులను రెటినోబ్లాస్టోమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత చికిత్స అందించడానికి వ్యయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనసూవా కపూర్ డాక్టర్ కావ్య పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రాజబాబు తదితరులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి

అవనిగడ్డ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు అడపా రామకోటి అని పలువురు పేర్కొన్నారు. అవనిగడ్డ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కీర్తిశేషులు అడపా రామకోటి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు అడపా రవి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చల్లపల్లి ఎస్ఐ సిహెచ్ చినబాబు బుధవారం స్థానిక బస్టాండ్‌లో ప్రారంభించారు. తొలుత రామకోటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామకోటి సేవా నిరతిని పుణికి పుచ్చుకున్న అడపా రవి సేవలు నిరుపమానమని కొనియాడారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చే విధంగా బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రామేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని మెరకనపల్లి పంచాయతీలోని టేకుపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువు తీరిన శ్రీ బాల పార్వతీ సమేత శ్రీ రామేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త యడవల్లి నీలలోహిత శాస్త్రి ఆధ్వర్యంలో రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి బ్రహ్మత్వంలో బుధవారం కళ్యాణ మహోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. యాత్రికులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం తరపున శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లకు పట్టు వస్త్రాలను పండితులకు అందించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి ఘంటసాల

మండల పరిధిలోని గోగినేనిపాలెంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పక్కనే ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రహారీ గోడ ఒకవైపు కృంగిపోయింది. ఈ విషయమైన ఆలయ కమిటీ సభ్యులు దాతను సంప్రదించారు. మాలెంపాటి ఆంజనేయులు రాజకీయ వారసుడు కుంపటి సుబ్బారావు కుంగిన వైపు ప్రహారీ గోడ నిర్మాణంతోపాటు ఆలయ ప్రాంగణంలో రాళ్లు వేయించేందుకు అంగీకరించి రూ.25 వేలు అందజేశారు. అనుకున్నదే తడవుగా పనులు చేపట్టి పూర్తి చేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కుంపటి సుబ్బారావుకు అభినందనలు తెలిపారు.

మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ఆసరా

ప్రజాశక్తి-మోపిదేవి

మరణించిన వారి కుటుంబాలకు వైయస్సార్ భీమా పథకం ఆసరాగా నిలుస్తుందని సర్పంచ్ చింతా శ్రీనివాసరావు అన్నారు.మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక గ్రామానికి చెందిన ఉప్పాల వెంకటేశ్వరరావు ఇటీవల మరణించారు. వైయస్సార్ భీమా పథకానికి ఆయన అర్హుడు కావడంతో పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా రూ.10 వేల నగదును కుమార్తెలు నాగలక్ష్మి, కృష్ణకుమారిలకు అందజేశారు. మిగిలిన రూ.90 వేలు నగదు వెంకటేశ్వరరావు భార్య వరలక్ష్మి ఖాతాలో జమ అవుతాయని గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కొప్పనాతి వెంకటేష్ తెలిపారు. బాధితుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చింతా శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రెడ్రౌతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మృతుడు వెంకటేశ్వరరావుకు వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యత్వం ఉండటంతో మట్టి ఖర్చుల నిమిత్తం మరో రూ.10వేలు అందించినట్లు రెడ్రౌతు వెంకటరమణ వెల్లడించారు.

పనిప్రదేశాల్లో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గుడివాడ

రాష్ట్రంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా కార్మికులకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి పరిశ్రమ, కర్మాగార, నిర్మాణ రంగ సంస్థల్లో పనిచేసే సిబ్బంది తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్లు వి.చక్రధర్ , ఎం.రాజేష్ బాబు కోరారు. బుధవారం పట్టణంలోని నిర్మాణంలో వున్న భవనాలను సందర్శించి యజమానులకు కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని వేళలను ఉదయం, సాయంత్రం సమయాలకు మార్చుకోవాలన్నారు. ఇటుక బట్టీలలో పనిచేసేవారు, నిర్మాణరంగ పనివార్లు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వారు ఎండ ప్రభావం లేని సమయాల్లో ఉదయం,సాయంత్రం పని చేసుకోవటానికి సంబంధిత యాజమాన్యాలు వారికి అనుమతిని ఇవ్వాలన్నారు. వేసవి తాపం నుండి ఉపశమనానికి చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. పని ప్రాంగణంలో తగిన తాగు నీటి సదుపాయం కల్పించాలని, అత్యవసర ఐస్ ప్యాక్ వడదెబ్బ నియంత్రణ పదార్థాలను కార్మికులకు అందుబాటులో ఉంచాలన్నారు. వీటిని తప్పకుండా పాటించాలని కోరుతూ , కార్మిక శాఖ తగిన అవగాహనను యజమానులకు ఆదేశాలు జారీ చేశారు.

పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతున్న కార్మికశాఖ సహాయ కమిషనర్లు

19న బెజవాడలో సిఎం పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఈనెల 19వ తేదీన విజయవాడలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఆయన తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి నగరంలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. అనంతరం "వలంటీర్లకు వందనం" కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఉత్తమ వలంటీర్లను సత్కరిస్తారు. మధ్యాహ్నం తిరిగి తన నివాసానికి చేరుకుంటారు.

మున్సిపల్ కార్మికులతో నేతలు త్రిమూర్తులు, ఖాసీం

తాడిగడప మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ

ప్రజాశక్తి - పెనమలూరు

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ కార్మికులు బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రకాష్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ... ఈనెలాఖరుకల్లా 60 ఏళ్ల వారికి ఇవ్వాల్సిన జీతాలు ఇస్తానని, కార్మికులకు ఇఎస్ఐ, గుర్తింపు కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. అర్జీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని కార్మికులకు, కార్మిక నేతలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, కానూరు పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు, వైసిపి నాయకులు అన్నే చిట్టిబాబు, సిఐటియు మండల నాయకులు ఎస్.కె మస్తాన్ వలి, ప్రజానాట్యమండలి కష్ణాజిల్లా కార్యదర్శి ఎస్‌కె.ఖాసీం, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు కొండలు, వై.సరళ, సహాయ కార్యదర్శి రత్నకరుణ, బుజ్జులు, ఇందిరా రాజు, వెంకటరెడ్డి, డేవిడ్ రాజ్, దుర్గారావు, మునియ్య పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పోర్టులకు వసతుల కల్పనలో ఎపిదే అగ్రస్థానం

సహా పోర్టుల ద్వారా సముద్ర వాణిజ్య అనుసంధానంలో ఆంధ్రప్రదేశ్‌కు తిరుగులేదన్నారు. మల్టీ మోడల్ కార్గో హబ్‌లు, సహజ వాయువుల పంపిణీ విస్తరణ ద్వారా పారిశ్రామిక, ఆర్థిక ప్రగతిలో మన రాష్ట్రం దూసుకెళ్లడం ఖాయమన్నారు. కష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఈనెల 22న కష్ణాజిల్లాలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమవుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోందన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం ద్వారా స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పోర్టు నిర్మాణం పూర్తయితే 80 వేల టన్నుల బరువుతో వచ్చే ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్నం రాగలుగుతాయన్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా చిలకలపూడి ఈతకొలను సమీపంలోని ఎనిమిదిన్నర ఎకరాల భారత్ స్కౌట్స్, గైడ్స్ ప్రాంతీయ శిక్షణ శిబిర మైదానానికి చేరుకొని ముఖ్యమంత్రి బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం పోర్టు మేనేజింగ్ డైరెక్టర్ విద్యాశంకర్, మెగా ప్రాజెక్ట్ హెడ్ తులసి దాస్, ఆర్డీవో ఐ.కిషోర్, తహశీల్దారు సునీల్ బాబు, ఆర్ఐ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా బైపాస్ పనులు

రామవరప్పాడు, గుణదల, కండ్రికలవైపు ట్రాఫిక్ తగ్గుతుంది. ప్రస్తుతం గన్నవరం–హైదరాబాద్ మధ్య వెళ్లే భారీ వాహనాలు రామవరప్పాడు, గుణదల, కండ్రిక, పైపుల రోడ్డు జంక్షన్, జక్కంపూడి మీదుగా ఇబ్రహీంపట్నం చేరుకుంటున్నాయి. బైపాస్ పూర్తయితే విజయవాడ నగరంలో భారీ వాహనాల రాకపోకల రద్దీ తగ్గనుంది. అంతేకాకుండా వాయు, శబ్ద కాలుష్యం కూడా కొంత మేరకు తగ్గనుంది.

హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనడం సిగ్గుచేటు

వైసిపి ప్రజాప్రతినిధుల తీరుపై సిపిఎం, సిపిఐ ఆగ్రహం

ప్రజాశక్తి - విజయవాడ : మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య అనైక్యత సృష్టించే బిజెపి, దాని అనుబంధ సంస్థలైన ఆర్‌ఎస్ఎస్, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ సంస్థలు ఈనెల 14న విజయవాడలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో లౌకిక పార్టీగా చెప్పుకునే అధికార వైసిపి ఎంఎల్‌ఎ మల్లాది విష్ణుతోపాటు ఆపార్టీకి చెందిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ పాల్గొనడం శోచనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. వారు బుధవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ...మతోన్మాదాన్ని ప్రేరేపించేందుకు, ఇతర వర్గాలను రెచ్చగొట్టేందుకు ఆర్‌ఎస్ఎస్, భజరంగదళ్, విహెచ్‌పి వంటి సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన రాజకీయ పబ్బం కోసం విస్తృతంగా వినియోగించుకుంటోందని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే నగరంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర బైక్‌ర్యాలీ ప్రారంభోత్సవంలో వైసిపి ఎంఎల్‌ఎ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, పలువురు స్వామీజీలు పాల్గొన్న మతప్రచార కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. లౌకిక విధానాన్ని పరిరక్షించాల్సిన నేతలు మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడం దారుణమని విమర్శించారు. మతోన్మాద కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు నగర ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజల మధ్య ఐక్యతకు, లౌకిక విలువలకు ప్రజాప్రతినిధులు పట్టుబడి ఉండాలని, మత సంబంధం లేకుండా పరిపాలన సాగించాలని కాశీనాథ్, కోటేశ్వరరావు కోరారు. గతంలోనూ ఇలాగే మతపరమైన కార్యక్రమాల్లో వైసిపి ప్రజాప్రతినిధులు పాల్గొని లౌకిక విధానానికి తూట్లు పొడిచే రీతిలో వ్యవహరించారని గుర్తుచేశారు. ప్రజల్లో చీలికలు తెచ్చి, ఉన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా సాగిన హనుమాన్ శోభాయాత్రకు పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు తమ సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుకునేందుకు అనుమతి నిరాకరించే పోలీసు అధికారులు....ఇతరులను రెచ్చగొట్టే రీతిలో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలకు అనుమతులను నిరాకరించాలని కోరారు. ఇప్పటికైనా మతోన్మాద కార్యక్రమాల్లో వైసిపి ప్రజాప్రతినిధులు పాల్గొనకుండా, లౌకిక విధానానికి కట్టుబడి ఉండాలని సిపిఎం, సిపిఐ నేతలు కోరారు.

సివిల్ పరీక్షలకు ఏర్పాట్లు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆదేశం
అభ్యర్థులు 12,359 మంది, వికలాంగులు 55 మంది
29 పరీక్షా కేంద్రాలు, 1,160 మంది ఇన్విజిలేటర్ల ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఈనెల 28వ తేదీన యుపిఎస్‌సి ఆధ్వర్యంలో జరిగే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈపరీక్ష నిర్వహణపై బుధవారం ఆయన నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్షకు 12,369 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పేపర్–1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు పేపర్–2 పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసి 1,160 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పటమట కెలిసి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో 55 మంది విభిన్నప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు ఒక రోజు ముందుగా ఈనెల 27న కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు 29 మంది వెన్యూ సూపర్వైజర్లు, 85 మంది అసిస్టెంట్ సూపర్ వైజర్లను నియమించినట్లు చెప్పారు. నలుగురు జిల్లా స్థాయి అధికారులు అసిస్టెంట్ కో–ఆర్డినేటింగ్ సూపర్‌వైజర్లుగా నియమించినట్లు తెలిపారు. సబ్ సెంటర్ సూపర్ వైజర్లు ఈనెల 25న అసిస్టెంట్ సూపర్వైజర్లు, ఇన్విజిలేటర్లతో పరీక్ష కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, పరీక్షల కస్టోడియన్ అధికారి కె.మోహన్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్వైజర్లు, ఇన్విజిలేటర్లకు పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై అవగాహన కల్పించారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆర్డీవోలు వైవి. ప్రసన్నలక్ష్మి, ఆర్ రవీంద్రరావు పాల్గొన్నారు.

కంటి వెలుగు డేటాను అప్‌లోడ్ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా నిర్వహించిన శస్త్ర చికిత్సలకు సంబంధించిన డేటాను త్వరితగతిన ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థల కంటి ఆసుపత్రులకు సూచించారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా నిర్వహించిన కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలపై బుధవారం ఆయన నగరంలోని తన కార్యాలయంలో వైద్యాధికారులు, కంటి ఆసుపత్రుల నిర్వహుకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ 60 సంవత్సరాల వయస్సు పైబడిన వారు జిల్లాలో సుమారు 2 లక్షల మందికి పైగా ఉన్నారన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా వీరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి కళ్ళజోళ్లు అందించడంతోపాటు శస్త్రచికిత్సలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 2020 నవంబర్ నుండి ఇప్పటివరకు 14,900 మందికి కంటి శస్త్ర చికిత్సలను నిర్వహించినట్లు చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉయ్యూరుకి చెందిన రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్‌లో 2,855 శస్త్ర చికిత్సలు జరగగా, నేటి వరకు 1600, ప్రభుత్వ ఆసుపత్రిలో 1702 శస్త్ర చికిత్సలు జరగగా ఇప్పటి వరకు 1,155, సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ సైన్స్‌లో 312 శస్త్ర చికిత్సలు జరగగా నేటి వరకు 89, సిబియం ఆసుపత్రిలో 682 శస్త్ర చికిత్సలు జరగగా నేటి వరకు 273, నూజివీడుకు చెందిన గిఫర్డ్ ఆసుపత్రిలో 2,972 శస్త్ర చికిత్సలు జరగగా నేటి వరకు 167, తాడిగడపకు చెందిన ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో 2,593 శస్త్ర చికిత్సలు జరగగా నేటి వరకు 157, పెదకాకానికి చెందిన శంకర కంటి ఆసుపత్రిలో 3,784 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించగా ఇప్పటి వరకు 2,591 మందికి సంబంధించిన డేటాను మాత్రమే అప్‌లోడ్ చేసినట్లు చెప్పారు. ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఎ.వెంకట రమణ, స్పెర్టికల్స్ డిస్టిబ్యూషన్ సెల్ అధికారి రఘురామ్, కంటి వెలుగు డిఇవో కిరణ్‌జ్యోతి, కంటి ఆసుపత్రుల ప్రతినిధులు రవి, ప్రసంగి, రాజశేఖర్, నరేంద్ర, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI, AT: MALKAJGIRI
O.S. No. **428** OF **2021**
BETWEEN:
Sri Mohd.Waseem ...Plaintiff
AND
Sri Mohd. Khasim and 312 others ...Defendants
To
1. Sri Veda Suresh Kumar, S/o. Raja Gopalam, R/o. 6-20, Seetharamapuram, Jaggaiahpet, Krishna District- 521175
2. Sridhar Parvathaneni, C/o. D. Dilip Kumar, R/o. 1-151, Srinagar Colony, ST. Johns Convent Road, Gannavaram, Krishna District- 521101.

Please take notice that the above mentioned Plaintiff/Petitioner herein has filed a suit against you seeking a relief of Partition and recovery of possession vide O.S. No.428 of 2021 on the file of Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, at Malkajgiri. In Spite of several notices sent to you but the same were not served on the above given addresses.

Therefore, you are hereby directed to appear on dt.**26.06.2023** at **10-30** A.M in the above Partition Suit in the said Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, at Malkajgiri. In the event, you fail to appear before Hon'ble Court on specified date and time either in person or through an advocate, then the case will be decided ex parte.

(BY ORDER OF THE COURT)
C. VIKRAM CHANDRA
ADVOCATE
16-2-145/8/3, 1st Floor, Malakpet, Judges Colony, Hyderabad-500036
Cell No.98488 88648

గౌరవనీయులైన జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మైలవరం కోర్టులో
STC NO. 24/22
మల్లెల శ్రీనివాసరావు ... పిటీషనర్
మరియు
చోడవరపు నాగరాజు ...ముద్దాయి

పై నెంబరు దావాలో ముద్దాయి అయిన మీరు కోర్టులో హాజరు అగుటకు వాయిదా ది. 25–5–2023 తేదీన వేసియున్నారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ కోర్టుకు ఆక్షేపణలు వున్నచో తెలియ చేసుకోవలెను. లేనిచో మీకు పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.
వాయిదాతేది: 25–5–2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారంగా)
మైలవరం
17–5–2023

పజ్జూరి వెంకట సాంబశివరావు,
పిటీషనరు తరఫున న్యాయవాది,
డా॥ ఎల్.హెచ్.ఆర్.కాంప్లెక్స్, మైలవరం.
సెల్ : **9949893633**

విజయవాడ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
S. O. P No: 12/2023
Between: -
1. Pingali Sree Ramulu
2. Pingali Aswadha Narayana
3. Pingali Chandra Sekhara Rao
4. Gollapudi Bhagya Lakshmi
5. Kanukolonu Rohini .... Petitioners

AND

NIL .... Respondent

పైన పేర్కొన్న S.O. P No: 12/2023 నందు పింగళి హరినారాయణ తండ్రి. సూర్యనారాయణ గారు ది.11–07–2022 న మరణించినారు. వారి భార్య పింగళి లలిత సుభద్ర గారు13–06–2013 న మరణించినారు. సదరు పింగళి హరినారాయణ గారు ఎటువంటి సంతతి లేకుండా intes-tate గా మరణించుట చేత, పైన పేర్కొన్న పిటీషనర్లు వారికీ వారసులై వుండి, సదరు పింగళి హరినారాయణ గారికి చెందిన SBI CAPS DMAT account ద్వారా వారు కొనుగోలు చేసిన అనగా SBI CAPS ద్వారా వారి పేరున గల అనగా Sbi CAP Securities, Account Code: 4865574, BO ID:120720018099721 Cust ID 45865574, Account Name: Harinarayana Pingali నందలి షేర్లు పైన పింగళి హరినారాయణ గారి వారసులు గా SUCCSSION CERTIFICATE కొరకు పైన పేర్కొన్న S.O.P. No: 12/2023 ను దాఖలు చేసి వున్నారు. సదరు S.O.P No: 12/2023 ది.28–6–23 న వాయిదా అయి వున్నది. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు వున్నా యెడల ది.28–6–23 పైన పేర్కొన్న కోర్టు వారి ముందుకు వ్యక్తిగతముగా గాని, ప్లీడరు ద్వారా గానీ హాజరు అయ్యి వానిని తెలుపవలసినదిగా యావన్మందికి తెలియ చేయడమైనది. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

/// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///
కె. జోగేశ్వరరావు,
పిటిషనర్లు తరఫున న్యాయవాది
విజయవాడ 29–110, శేషాద్రి శాస్త్రి వారి స్ట్రీట్,
18–05–23 గవర్నరుపేట, విజయవాడ –2

పేదలకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

జగన్‌తోనే పేదలకు మేలు జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లిలో ఆర్‌ఎస్ నం.88లో 136 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు, 11 పట్టాలు వైసీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గొల్లనపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, అవి కొంతమంది ఆక్రమణలో ఉండటం వల్ల పేదలకు స్థలాలు ఇవ్వడానికి సమయం పట్టిందన్నారు. గతంలో కేటాయించిన స్థలాల్లో గృహాల నిర్మాణాలు జరగని కారణంగా వాటికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించి పక్కా ఇల్లు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తుందన్నారు. దానికి మరి కొంత డ్వాక్రా నుండి రుణంగా తీసుకుని ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పేదలకు సొంతింటి కల నిజం చేయాలని ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఇస్తుందని, మంచి ఇల్లు కట్టుకొని అందులో నివసించాలన్నారు. ప్రతి పేద కుటుంబానికి భూమి, ఇల్లు తప్పనిసరిగా ఉండాలని, గన్నవరం ప్రాంతంలో ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైసీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్ మాట్లాడుతూ పేదల పక్షపాతి వంశీ అన్నారు. గొల్లనపల్లి గ్రామంలో కొండ పోరంబోకు భూమిని రీ సర్వే చేయించి ప్లాట్స్ విడగొట్టారన్నారు. పేదలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి ముందుంటారని, అలాంటి ఎమ్మెల్యేని మూడోసారి గెలిపించుకోవడానికి విశేష కృషి చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీతో పాటు గొల్లనపల్లి సర్పంచ్ ప్రశాంతి, వైసిపి నాయకులు నీలం ప్రవీణ్ కుమార్, కె.శివకుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్న శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెదపారుపూడి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పెదపారుపూడి గ్రామంలో నిర్వహిస్తున్న పనులను ఆ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నత్తా స్ఫూర్తి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి మాట్లాడుతూ పెదపారుపూడిలో 252 మంది జాబ్ కార్డు ఉన్న ఉపాధి కూలీలు పనిచేస్తున్నారన్నారు. మండలం మొత్తంగా 3,562 మంది పనిచేస్తున్నారన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా ప్రభుత్వ లెక్కల ప్రకారం కొలతలు, హాజరు సక్రమంగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పొనుగుమాటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న అధికారులు

వైఎస్ఆర్ రైతు భరోసా జాబితా విడుదల

మచిలీపట్నం రూరల్ : వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సాయం క్రింద సంవత్సరానికి రూ.13,500 అందజేస్తోందని పెదపట్నం సర్పంచ్ జి.అనూష తెలిపారు. సార్వ వరి పంటకు సాయంగా ఈనెలలో 5.500 మొదట విడతగా 152 మంది పెదపట్నం రైతులకు రూ.8.36 లక్షలు మంజూరవుతుందన్నారు. పెదపట్నం రైతు భరోసా కేంద్రం సలహా మండలి అధ్యక్షులు గడిదేశి రాజు ఆధ్వర్యంలో రైతు భరోసా లబ్దిదారుల జాబితాను అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవల్లిక విడుదల చేశారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఈ నెల 22 తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోర్టు పనులు, మెడికల్ కాలేజీ , హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభించనున్న విషయం తెలిసిందే. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సిఎం పర్యటన కరపత్రాలను పెదపట్నం గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటికీ వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి సభ్యులు జి.బాలజేసు,జి.రాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల పరిధిలో పరిధిలోని మాజేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యుడు కొత్తమాజేరు గ్రామానికి చెందిన ముదునూరి కోటేశ్వరరావు (60) ఆదివారం మరణించారు. ఆయన సొసైటీ సభ్యుడు కావడంతో మట్టి ఖర్చుల నిమిత్తం మాజేరు పీ.ఏ.సి.ఎస్ తరుపున రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యుడైన ముదునూరి రాజశేఖరుకు పి.ఏ.సి.ఎస్ చైర్ పర్సన్ అరజా శివశంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సన్స్ మోతుకూరి నాగమల్లేశ్వరరావు, పల్లి కోటేశ్వరరావు, సంఘ సీఈఓ ఎస్.ఎస్.చక్రపాణి పాల్గొన్నారు.

బందరు పోర్టు పేరుతో నాటకాలు ఆపండి

పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఆగ్రహం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బందరు నాటకాల రాయుడు పేర్ని నాని అనీ, ఆయన చేసే నాటకాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. బుధవారం స్థానిక నియోజక వర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో పేర్ని నాటకాలకు తెర దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బందరు పోర్ట్ నిర్మించాలని అనుకుంటున్నారా? లేక బందరు బస్టాండ్ నిర్మించాలనుకుంటున్నారా? అనే దానిపై ముందు స్పష్టత ఇవ్వాలన్నారు. ఎన్నికలకు ఆరు నెలలు ముందు నాటకాల రాయుడు నానికి బందరు పోర్ట్ గుర్తుకొచ్చిందా? అని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో 6220 ఎకరాలతో పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశావు? కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో 5400 ఎకరాలతో పోర్టు నిర్మాణం అని ఒంటెలెక్కి ఊరేగారని విమర్శించారు. ఇప్పుడు జగన్‌రెడ్డితో 1800 ఎకరాల్లో పోర్టు నిర్మాణం అంటూ హడావుడి చేస్తున్నారన్నారు. పోర్ట్ నిర్మాణం కాకపోతే కోనేరు సెంటర్లో మోకాళ్ళ పై నిలబడి ముక్కు నేలకరాసి రాజకీయాల నుండి తప్పుకుంటానని చెప్పిన పేర్ని నాని ఇప్పుడు ఆ విషయం గురించి ఏమి మాట్లాడతారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, పిషింగ్ హార్బర్‌కు నిధులు తెచ్చినట్లుగా పేర్ని నాని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. జి.ప్లస్ గృహాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. స్టేడియం సంగతేంటి,డ్రైనేజ్ నిధులు ఏమయ్యాయో చెప్పాలని కోరారు. నాలుగు సంవత్సరాల పాటు బందరు అభివృద్ధిని వదిలేసి ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మళ్లీ మరో నాటకానికి తెర లేపాడని విమర్శించారు. బందరు అభివద్ధిపై 22న జగన్ రెడ్డి సమక్షంలో వేదికపై చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, ఇలియాస్ పాషా, కార్పొరేటర్లు డి.అనిత, సమత కీర్తి, కుంచె నాని, గోపు సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

గంజాయికి కేంద్రంగా ఎపి : బిజెపి

ప్రజాశక్తి-గుడివాడ

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎపి ఇన్‌చార్జి సునీల్ దియోధర్ విమర్శించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఛార్జిషీట్ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, బిట్ర శివనారాయణ, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, బుచ్చిరాజు, శ్రీనివాసవర్మ, భోగాది రామదేవిలతో కలిసి గుడివాడ నియోజకవర్గ సమస్యలపై బిజెపి చార్జిషీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్‌దియోధర్ మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని గాడిదలా, కుక్కలా బూతులు మాట్లాడుతూ ఫేమస్ అయ్యాడన్నారు. ఎమ్మెల్యే మాటలతో ఏపీ పరువు పోతోందన్నారు. తెలుగు వారికి విశిష్టత కలిగిన సంక్రాంతి పండుగను క్యాషినో, క్యాబిరే డ్యాన్సులుగా మార్చేచిన నాయకుడు బిజెపిలో ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవి నుండి తొలగించేవారమన్నారు. గుడివాడ యువతను సర్వనాశనం చేస్తున్న కొడాలి నాని జీవితంలో అసెంబ్లీ గడప తొక్కకుండా ప్రజలు చూడాలన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే కొడాలి నాని లాంటి ఎమ్మెల్యేలను జైలుకు పంపుతామన్నారు. అనంతరం పట్టణంలో సమస్యలపై డిఎస్‌పికి చార్జిషీట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురే గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి : బండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ కోరారు. జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం మచిలీపట్నంలోని కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పట్టణ,గ్రామస్థాయిలో నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. నియోజవర్గంలోని డివిజన్, పంచాయతీ స్థాయి కమిటీలను పూర్తిస్థాయిలో వేసి బాధ్యతలను అప్ప చెబుతామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి నాయకులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. వేసవిని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల చలివేంద్రాలు ప్రారంభించి మజ్జిగ, మంచినీరు, శీతల పానీయాలు అందించే కార్యక్రమాన్ని గురువారం నుంచి నుండి ఏర్పాటు చేస్తున్నామన్నారు. జన సైనికులు తమ పరిధిలో సేవలందించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, మండల పార్టీ అధ్యక్షుడు గల్లా తిమోతి, ఉపాధ్యక్షులు మహమ్మద్ సమీర్, నాయకులు కొట్టే వెంకట్రావు,చిట్టూరి శివప్రసాద్, ఏడుం బాకుల వాసు, భీరం సుదర్శన్, వడ్డీ చిరంజీవి, తిరుమలశెట్టి నాగరాజు, దేవర వీరబాబు, కర్రీ మహేష్, శాయన శివ, చింతలగుంట కొండ, బడేటి రమణ, ఈవన మణిబాబు, యస్వంత్, పవన్, కొల్లపల్లి గణేశ్, మానేపల్లి ఉషారాణి మండల, పట్టణ నాయకులు, డివిజన్ ఇంఛార్జ్, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

వేసవి తీవ్ర ఎండలను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ కలెక్టర్‌ని కోరారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, వ్యాపారా కూడళ్ల వద్ద వార్డు సచివాలయ వాలంటీర్ల ద్వారా వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయాణీకులు, బాటసారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ముందుకొచ్చి ప్రజల దాహర్తిని తీర్చాలని కోరారు. బుధవారం మచిలీపట్టణం జగన్నాధపురంలో ఐనవోలు పార్ధ సారధి సాయి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి అంజి బాబు, ఐనవోలు చలపతి, సాయి, మేకల వాసుదేవ నారాయణ, లంకిశెట్టి సాయిబాబు, అడ్వకేట్లు కమ్మిల విజయ కుమార్, జొన్నల వెంకట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొర్రపాటి వెంకట కృష్ణయ్యకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండలం నడకుదురు శివారు రాముడుపాలెం టీడీపీ ప్రముఖులు కొర్రపాటి వెంకట కష్ణయ్య మతికి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ సంతాపం తెలియచేసారు. బుధవారం రాముడుపాలెం వచ్చిన ఆయన వెంకట కష్ణయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్సులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, నడకుదురు మాజీ సర్పంచ్ మాతంగి వేణు, టీడీపీ నేత కొర్రపాటి భాస్కరరావు, కొర్రపాటి బుజ్జమ్మలు పాల్గొన్నారు.

9 మంది క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-గుడివాడ

ఆన్‌లైన్‌లో క్రికెట్‌పై బెట్టింగ్ నిర్వహిస్తున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామని గుడివాడ డివిజనల్ పోలీసు అధికారి పి.శ్రీకాంత్ తెలిపారు. బుధవారం స్థానిక 2టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ తులసీధర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. గీతాభవన్‌రోడ్డులోని పాత ఇనపకొట్టులో మహ్మద్ ముజీబ్‌రెహ్మాన్, షేక్ బాషా, తిరుమలశెట్టి దైవదానం, అబ్దుల్ జహీర్, చిగురుపల్లి పాండురంగారావు, షేక్ షహిన్‌షా, తిరుమలశెట్టి ఏసు, గండేటి దుర్గాప్రసాద్, షేక్ ఇస్మాయిల్‌లు గత కొంత కాలంగా క్రికెట్‌పై బెట్టింగ్ నిర్వహిస్తునట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 8 సెల్‌ఫోన్లు, టివి, రూ.38490 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ మురళీకృష్ణ, ఎఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శనీయం సుందరయ్య జీవితం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-సింగ్‌నగర్: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపిఎం అఖిల భారత తొలి ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాలు అజిత్‌సింగ్‌నగర్ వడ్డెర కాలనీ, ఉడా కాలనీ, శాంతినగర్, కండ్రిక కాలనీ తదితర ప్రాంతాల్లో బుధవారం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటాలకు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ నేటి యువతరానికి సుందరయ్య జీవితం ఆదర్శనీయమన్నారు. ప్రజాప్రతినిధులు నిజాయితీగా ఎలా ఉండాలో ఆచరణలో సుందరయ్య చేసి చూపించారన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం నుండి మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న పాలకులు నిత్యం పేదల ప్రతినిధులుగా చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, పేద, మధ్యతరగతి ప్రజలను నాశనం చేస్తూ పెత్తందారులపై పోరాటం అంటూ ఉపన్యాసాలు చేయడం శోచనీయమన్నారు. పేదల తరఫున నిలబడింది, పోరాడింది కమ్యూనిస్టులు, వామపక్షాలు, అభ్యుదయవాదులేనన్నారు. దున్నేవాడికే భూమి నినాదాన్ని ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులేనని చెప్పారు. నైజాం నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం ఫలితంగానే భూసంస్కరణలు ముందుకు వచ్చాయన్నారు. నేడున్న పాలకులు భూ పంపిణీ నిలిపివేసి, బలవంతంగా భూములు సేకరిస్తున్నారని విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ఎజెండాను రంగంలోకి తెచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. ప్రజలను మభ్యపరచటానికి, ఓట్లు గుంజటానికి, ప్రజలను బెదిరించడానికి ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను సాధనంగా మార్చుకున్నాయని విమర్శించారు. పథకాల పేరుతో మభ్యపెడుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. ప్రజలు వాస్తవాలను గమనించి పాలకుల దుష్ట పన్నాగాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులకు, వామపక్షాలకు, అభ్యుదయవాదులకు మద్దతు ఇవ్వాలని కోరారు. సుందరయ్య వర్ధంతి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలన్నారు. ఈ నెల 19వ తేదీన విజయవాడలోని లెనిన్ సెంటర్లో జరిగే బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.శ్రీదేవి, బి.రమణారావు, కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, జి.ఝాన్సీ, వెంకటరెడ్డి, సాంబిరెడ్డి, నాగమ్మ, మూర్తి, నాగార్జున, బ్రహ్మం, ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్యకు నివాళులర్పిస్తున్న ప్రజలు

సూత్రా ఫ్యాషన్ ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బెంజ్ సర్కిల్ వద్ద గల శేష సాయి కళ్యాణ వేదిక నందు బుధవారం సూత్రా ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన ప్రముఖ మోడల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కె.ప్రసాద్ మాట్లాడుతూ ప్రదర్శన రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రదర్శనలో అన్ని రకాల దుస్తులు, డ్రస్సులు, చీరలు, ఆభరణాలు, పాదరక్షలు, గృహోపకరణాలు, బ్యూటీ ఉత్పత్తులు, కాస్మోటిక్స్, గిఫ్ట్ ఆర్టికల్స్ వంటివి వుంటాయని తెలిపారు.

చెస్ పోటీల్లో శ్రీ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ గౌతమ్ విద్యాసంస్థల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. అనంతపురంలో ఈ నెల 11 నుండి 15వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2023లో ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన సభ బుధవారం స్కూల్ ఆవరణలో స్కూల్ డైరెక్టర్ ఎన్.సూర్యారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ ఫిడే చెస్‌టోర్నమెంట్ అండర్- 15 కేటగిరీలో తమ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న పి. దుర్గాప్రసాద్ ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని అన్నారు. ఐదో తరగతి చదువుతున్న కె.లలిత్ నాగ బాలాజీ అండర్ -11 కేటగిరిలో తతీయ స్థానం సాధించాడని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపల్ పి.తులసి, చదరంగం మాస్టారు ఎ.రామకృష్ణ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: 54వ డివిజన్‌లో టిడిపి డివిజన్ అధ్యక్షులు సయ్యద్ సలీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగను టిడిపి మైనార్టీ నాయకులు ఎం.ఎస్.బేగ్ పాల్గొనిపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సయ్యద్ సలీం మజ్జిగ పంపిణీ చేయటం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయ కార్యదర్శి సాంపల్లి రాధాకృష్ణ, నాయకులు సయ్యద్ కరీముల్లా, కొప్పుల గంగాధరరెడ్డి, షేక్ సుభాని, కత్తి దేవిడ్,షేక్ తారిక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

సిక్కిం నృత్యాలతో అలరించిన 'రాకేష్' విద్యార్థినులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనాబ్ ఎస్. అబ్దుల్ నజీర్ సమక్షంలో ఏపి రాజభవన్ దర్బార్ హాలులో ఈనెల 16వ తేదీ మంగళవారం సిక్కిం అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రాజభవన్ ఆహ్వానం మేరకు 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరిగిన సిక్కిం అవతరణ దినోత్సవ వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్‌కు చెందిన రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు పాల్గొని సిక్కిం సంప్రదాయక నత్యాన్ని ప్రదర్శించి ఆహూతులను అలరించారు. ఈ సందర్భంగా రాకేష్ స్కూల్ విద్యార్థులు చేసిన సిక్కిం నృత్యాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా చూశారు. అత్యంత అద్భుతంగా రాకేష్ స్కూల్ విద్యార్థినిలు చేసిన నృత్యాన్ని పలువురు అభినందించారు. అనంతరం గవర్నర్‌తో రాకేష్ స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రావు, విద్యార్థులు ఫొటో దిగారు. అనంతరం విందులో పాల్గొన్నారు.

అంబేద్కర్ స్మృతివనం త్వరగా పూర్తిచేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: నిర్దేశించిన సమయంలోపు అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ల పని విధానం ఉండాలని, లేనట్లయితే ఇబ్బందులు తప్పవని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. విజయవాడ పిడబ్ల్యూడి గ్రౌండ్స్ లోని అంబేద్కర్ స్మృతి వనము పనుల తీరును బుధవారం కమిషనర్ పరిశీలించారు. ముందుగా అప్పగించిన వర్క్‌ను నిర్దేశించిన సమయం లోపులో పని చేయించే విధంగా కాంట్రాక్టర్ ప్లాన్ చేసుకొని దాని కనుగుణంగా వర్కర్స్‌తో పనులు చేయించాలని కానీ ఆ తీరుగా ఇక్కడ పనులు జరగడం లేదని కాంట్రాక్టర్‌పై కమిషనర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం పనులు నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా పూర్తి చేయాలని కోరారు.

వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలోని రెండవ, నాలుగవ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మూడు కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను న్యాయస్థానంలో బుధవారం ప్రవేశపెట్టగా, మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా తెలిపారు.

ఎరా ఎలక్ట్రిక్ బైక్ ఫ్రీ బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎరా ఎలక్ట్రిక్ మోటార్ బైక్ ఫ్రీ బుకింగ్ ఆఫర్ ప్రారంభించినట్లు సంస్థ నిర్వాహకులు రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ ఫ్రీ బుకింగ్ ఈ నెల17 నుండి మెట్టర్ డాట్ ఇన్, ఫ్లిప్ కార్ట్ డాట్ కామ్, ఓటో క్యాపిటల్ డాట్ ఇన్, లలో బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశ వ్యాప్తంగా 25 జిల్లాల్లో బుక్ చేసుకునే అవకాశం వుందని తెలిపారు ఎర్లీ బుకింగ్ తో ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.

తెలుగు అక్షరమాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక సత్యనారాయణపురంలోని చిత్ర రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణాశిబిరం బుధవారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీ కె. నాని కుమార్ హాజరై తెలుగు అక్షరమాల మూల గురించి విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, స్పోకెన్ ఇంగ్లీష్, మెడిటేషన్, దేశ భక్తి గీతాలు, తెలుగు అక్షరమాల శిక్షణ తదితర అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. అనంతరం దేశ భక్తి గీతాలు, సెన్, క్యారమ్స్ తదితర ఆట, పాటలు పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, రికార్డు అసిస్టెంట్ కె.కె ప్రణీత పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో గ్రేడ్ వన్ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పట్టణ బౌద్ధ పాసకులు మరియు హైకోర్టు న్యాయవాది ఎం ఏ నాగభూషణం పిల్లలకు జగ్గయ్యపేట బౌద్ధ స్తూపం దాని యొక్క చారిత్రక విలువల గురించి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాధికారి అంగీకారంతో పిల్లలకు జగ్గయ్యపేట బౌద్ధ స్తూపాన్ని ఎలా సందర్శించాలి దాని యొక్క వాచ్మెన్ సెల్ నెంబరు మరియు దాని పైన అధికారి నెంబరు ఇవ్వడం జరిగింది.

ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి రెడ్డీస్ లాబ్స్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించినందుకు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కొటేషన్ అందుకున్నట్లు సంస్థ నిర్వాహకులు ఈశ్వర్. కె ఒక ప్రకటనలో తెలిపారు. మే 17న డాక్టర్ రెడ్డీస్ రూరల్ హెల్త్ టీమ్ వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 30813 మంది వైద్యులు సందేశాలు రాసిన అట్ట ముక్కలతో వివరించినట్లు తెలిపారు. తమ సంస్థ వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

డిఆర్‌డిఎకు రక్షణ పరికరాలు అందజేత

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ రూరల్ ప్రాంతంలోని వీరపనేనిగూడెంలోని రమేష్ ఏరోస్పేస్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీస్ సంస్థ డిఆర్‌డిఓ సంస్థకు అతిపెద్ద కాంపోజిట్ జెట్ డిఫ్లెక్టర్‌ను అందజేసినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.రమేష్ బాబు తెలిపారు. బుధవారం సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందచేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఇస్రో, డి ఆర్ డి ఓ లకు రక్షణ పరికరాలను అవసరమైన ఉత్పత్తులను తయారు చేయడంలో తమ సంస్థ ముందు వుందని అన్నారు.నూతనంగా అతి పెద్ద కంపోజిట్ జెట్ డిఫ్లెక్టర్ ని ఫ్యాక్టరీ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రామ మనోహర్ బాబు సమక్షంలో అందజేసినట్లు తెలిపారు. ఐ. ఎస్. ఓ 9001-2015 సర్టిఫికేట్ కలిగిన తమ సంస్థ నాణ్యత తో కూడిన ప్రొడక్ట్స్ ను ఇస్రో అవసరాలకు అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ డైరెక్టర్ శీలా వాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాయని కిషోర్ నాథ్, డి ఆర్ డి ఓ శాస్త్రవేత్తలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రమేష్ ఏరోస్పేస్ సంస్థను అభినందించారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్శిపేట సెంటర్, పడవలరేవు సెంటర్ ఏరియాలోని ప్రజలకు దిశ యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలపై బుధవారం అవగాహన కల్పించారు. పోలీస్ అధికారులు చేరువ వాహనం ద్వారా దిశ యాప్ ఉపయోగాలు, సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి, తీసుకునే జాగ్రత్తలు, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వంటి పలు అంశాలపై వివరించారు. మహిళా సంబంధిత నేరాలు, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.